KL College of Agriculture conducted a Literacy Competition for School children on behalf of Agricultural Education Day on December 3rd, 2025 (Remembrance of the Birth Anniversary of Dr Rajendra Prasad, the First President of India)

ఆంధ్రప్రభ

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మంగళగిరి టౌన్ నవంబర్ 23 ఆంధ్రప్రభ: ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషించటంతోపాటు రూపకర్త, రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయమని కెఎల్ యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ అన్నారు. శనివారం మంగళగిరి మండలంలోని పెదవడ్లపూడి నాగార్జున హైస్కూలు విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్య ంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని వ్యాసరచన, వక్తృత్వం, నాటక పోటీలు నిర్వహిం చినట్లు ఆయన పేర్కొన్నారు. సార్వభౌమ, సామ్యవాద, లౌకిక మరియు ప్రజాస్వామిక గణతంత్రానికి పునాది వేసిన రాజ్యాంగ సభ యొక్క దార్శనికతను గౌరవించబడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ రాజశేఖరరావు, డీన్ లు డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్ సమీర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

24/11/2024 | Guntur | Page : 13
Source : https://epaper.prabhanews.com

సాక్షి

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**తాడేపల్లిరూరల్ :** పెదవడ్లపూడి గ్రామంలోని నాగార్జున హైస్కూల్ విద్యార్థులకు శనివారం వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన, వక్తృత్వ, నాటిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి. బాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలోని అతి పెద్ద రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోసించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయమన్నారు. డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ మాట్లాడుతూ సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక గణతంత్రానికి పునాది వేసిన రాజ్యాంగ సభ దార్శినికతను గౌరవించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కో–ఆర్డినేటర్ పి. సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఎవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ రాజశేఖరరావు, డీన్లు డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, హబీబుల్లా ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్ సమీర్, కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



వ్యాసరచనలో విద్యార్థులు